తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
08 జూలై 2024
పేజీలు : 08

# క్రీడా ప్రాంగణాలకు మోక్షం ఎప్పుడో..?




- పేరుకే క్రీడా ప్రాంగణాలు.. బోర్డులు తప్ప ఆటల్లేవ్
- నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు
- పలు గ్రామాల్లో ఊరవతల క్రీడా ప్రాంగణాలు
- క్రీడా ప్రాంగణాల్లో పిచ్చిమొక్కలు, ముళ్లపదలు
- వసతులు, పరికరాలు లేక కన్నెత్తిచూడని క్రీడాకారులు
- బిల్లుల కోసమే క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు
- జిల్లాలో వ్యాప్తంగా కోట్లాది రూపాయలు వృథా



సంగారెడ్డి ప్రతినిధి, జులై 7(జనంసాక్షి)
గ్రామీణ ప్రాంత యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంచాలని ఉద్దేశంతో జిల్లాలోని పంచాయతీ పరిధిలోని గ్రామాలు అలాగే పట్టణాల్లోని ప్రతి వార్డులో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ప్రాజెక్ట్ చేపట్టారు. ఒక ఎకరం విస్తీర్ణంలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, అందులో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులు, లాంగ్ జంప్ పిట్లతో పాటు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేయాలని గైడ్ లైన్స్లో పేర్కొన్నారు. ఎంపిక చేసిన స్థలం చుట్టూ ఫెన్సింగ్ మాదిరిగా కానుగు, వెదురు, తంగేడు మొదలగు చెట్లు పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. స్థల సేకరణలో ప్రజా ప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో ఎక్కడపడితే అక్కడ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ఈ స్థలాలు ఇప్పుడు ఎందుకు పనికి రాకుండా ఖాళీగా ఉంటున్నాయి. 4లో..




---



## వీఆర్వో వ్యవస్థను మళ్లీ కొనసాగించాలి

**నాగల్గిద్ద జూలై 7 (జనం సాక్షి)**
రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన విఆర్వో వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసిందని అందుకు సంబంధించిన జీవో 121ని వెంటనే రద్దు చేయాలని ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి జెఏసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. 5700 మంది వీఆర్వోల ఉద్యోగ భద్రత సర్వీస్ మరియు పదోన్నతులకు నష్టం జరగకుండా తిరిగి రెవెన్యూ శాఖలో పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ అంజన్న, సత్యనారాయణ, ఖాదర్,గోరక్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇస్లామిక్ సంవత్సరాది

- మొహరం ముస్లింలకు మొదటి మాసం
- ఈ నెలలోనే పీర్ల పండుగ

**వనపర్తి, జూలై07 (జనంసాక్షి):**
నేడు (సోమవారం)ఇస్లామిక్ సంవత్సర తొలి దినం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లీం సోదరులు మొహరం 1వ తేదీని సంవత్సరాదిగా పరిగణిస్తారు. ఈ నెలలోనే దేశవ్యాప్తంగా పీర్ల పండుగను జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాలకు పీర్ల పండుగతో అవినాభావ సంబంధం ఉన్నది. గంగా జమునా తహజీబ్ గా అభివర్ణించే భారతీయ మత సామరస్యానికి ప్రతీకయై నిలుస్తున్నది . పీర్ల పండుగను నిర్వహించే వారికి అప్పట్లో పాలకులు చావిళ్ళు (మసీదులు) కట్టించడమే కాకుండా పీర్ల మాన్యాల పేరు మీద భూములను కేటాయించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పీర్ల సవారీల ప్రదర్శన ముఖ్య భూమిక పోషించింది .అసోయ్ దూలా ఆరతి –కాళ్ళగజ్జెల గమ్మతీ అనే పాట ఊరూరా



ఉద్యమకారుల్లో ఉద్వేగ భరితమైన ఉత్సాహాన్ని నింపింది. కుల, మతాలకు అతీతం గా 10 రోజుల పాటు జరుపుకునే పీర్ల పండుగకు ఎనలేని ప్రాముఖ్యత ఇప్పటికీ లభిస్తుండడం విశేషం .పీర్ల చావిళ్ళ ముందు అలాయి గుంతలు తవ్వి, వాటిలో అగ్ని గుండాన్ని రాజేసి పాటలు పాడుతూ సంబురాలు చేసుకుంటారు .పీర్ల సవార్లను ఎత్తే వారు పూనకంతో అలాయిలోని నిప్పు కణికల పైనుంచి నడుస్తుంటారు .కొన్ని సందర్భాల్లో అలాయి దుంకే కార్యక్రమాల వద్ద అగ్రవర్ణాలు, దళితుల మధ్య కొట్లాటలు చేసుకోవడం కొట్టుకొనడం లాంటి దుదృష్టకర సంఘటనలు చోటు చేసుకుంటాయి. 4లో..



## మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

కౌడిపల్లి జులై 7 (జనం సాక్షి)

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో రామానందా చటర్జీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బర్ల రాజు, దాకూర్ గ్రామానికి చెందిన భాగ్య రావు మరణం తీరని లోటని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు కొనియాడారు. టీవైజెఎఫ్ యూనియన్ తరపున ఉన్న అన్ని జిల్లాల జర్నలిస్టులు ఇటీవల మరణించిన భాగ్య రావు, బర్ల రాజు, కుటుంబానికి మీకు తోచినంత ఆర్థిక సాయం చేయాలని కోరుతూజర్నలిస్టు బర్ల రాజు 4 తారీఖున ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వెళ్లి డ్యామ్‌లో స్నానం చేస్తూ ఊపిరాడక మృతి చెందాడు. అలాగే భాగ్య రావు, కూడా అతి చిన్న వయసులో హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడం జరిగింది ఈ రెండు కుటుంబాలకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనియన్లు ఏకమై ఎవరికి తోచినంత వారు సహాయం చేసి ఈ బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కౌడిపల్లి ప్రెస్ క్లబ్ తరపున తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, మధు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## జై భవాని సేవాలాల్ కలశ ప్రతిష్టాపన

కంగ్టి జులై 7 (జనం సాక్షి)

కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి దేవనాయక్ తండాలో జై భవాని సేవాలాల్ కలశ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. కులదైవ మైన భవాని, సేవాలాల్ నూతన మందిరం నిర్మాణంలో భాగంగా ఇప్పటికే నూతన ఆలయంలో జై భవాని సేవాలాల్ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. ఆదివారం సప్తాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు గ్రామంలోని ప్రజలే కాకుండా పక్క తండాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు భక్తి శ్రద్ధలతో గ్రామంలోని మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి జై భవాని సేవాలాల్ ఆలయం చేరుకొని బోనాలు సమర్పించారు.



## రోడ్డు సమస్య పరిష్కరించండి

కంగ్టి జులై 7( జనం సాక్షి)

మండల కేంద్రమైన కంగ్టి గ్రామం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కాలనీలోని రోడ్డు సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు అధికారులను కోరుచున్నారు. కాలనీలో వర్షాకాలం వచ్చిందంటే పూర్తిగా బురదమయమై నడవలేని పరిస్థితి నెలకొనడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. నిత్యం విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే బురదలొంచే వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ బాధను అర్థం చేసుకొని సిసి రోడ్డు వేసి మోరి నిర్మించాలని కోరారు.

# సదాశివపేటలో రక్తదాన శిబిరం

### హాజరైన టీజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి

సదాశివపేట జులై7(జనం సాక్షి)

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి జయ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సదాశివపేట పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్నం సుభాష్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని డిసిసిబి అధ్యక్షురాలు, టీజీ ఐఐసీ ఛైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పట్నం సుభాష్ మాట్లాడుతూ జగ్గారెడ్డి, కూతురు జయరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారో గ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సిద్దాన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు గుండు రవి, పిల్లోడి విశ్వనాథం, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు చోటు



భాయ్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రైపాడ్ రమేష్, కదాలి అంజి, శరత్, ప్రేమ్, శేజీ, ఖలీల్, కల్యాణ్ రాజ్, హాజీ, అరుణ్, తుకారాం, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్గారెడ్డి జన్మదినం వేడుకలు

సదాశివపేట జులై 7 (జనం సాక్షి)

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఆయన కూతురు జయ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ



ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు, సంగారెడ్డి ప్రజల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కూతురు జయరెడ్డిలు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రాంరెడ్డి, మండల అధ్యక్షుడు సిద్దన్న, మున్సిపల్ కౌన్సిలర్లు గుండు రవి, పిల్లోడు విశ్వనాథం, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, హాజీ, అరుణ్, రావుఫ్, లాల్బన్ సత్యనారాయణ, సజ్జి,, శరత్, తుకారాం, పృథ్వీ రాజ్,రఘు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఆర్థిక చేయూత



కొండపాక, జులై,7(జనం సాక్షి):

మండలంలోని దుద్దెద జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన పబ్బోజు విజయలక్ష్మి ఆచారీ కూతురు,పబ్బోజు రక్షితకు ఆదివారం దుద్దెద ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ రూ10 వేలు ఆర్థిక సహాయం అందించా రు.ఈ సందర్భంగా అధ్యక్షులు మిద్దె రమేష్ మాట్లాడుతూ పేదరికాన్ని జయించి ఉన్నతంగా చదివి బాసర ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం హర్షించదగిన విషయ మని తెలిపారు.విద్యార్థినిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు చదువులో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బాకి ప్రభాకర్, ఉపాధ్య క్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మిద్దె శివకుమార్, సభ్యులు మహమ్మద్ మొహినొద్దీన్, నూనె కుమార్ యాదవ్, పెద్దంకుల నరేందర్, గున్నాల శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కాటపాక లింగం, మహమ్మద్ జబ్బర్, మంతూరి నర్సింలు, కొన్నె యాదగిరి, చిలుముల శ్రీరాములు, ఆరేళ్ల ప్రదీప్ లు పాల్గొన్నారు.



## బండి సంజయ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

హుస్నాబాద్, జులై 07(జనంసాక్షి)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ని ఆదివారం బీజేపీ హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, అక్కన్నపేట మండల మాజీ అధ్యక్షుడు గొళ్లపల్లి వీరాచారి కరీంనగర్‌లోని బండి సంజయ్ కుమార్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. వీరితో పాటు బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మేఘన్న చేయూత.!

శ్రీరంగాపూర్ జులై 7 (జనం సాక్షి)

శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఈరపాగ అనురాధలి అనారోగ్యంతో మరణించారు.. మృతురాలి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లికొడయ్యగారి వెంకటస్వామి



గారులి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న గార్లలి చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామనిమండల మరియు గ్రామనాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండయ్యగారి వెంకటస్వామి, మండల కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటపల్లి శంకర్ నాయుడు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడు, ఈ కురుమన్ జె ఆశన్న, వెంకటాపూర్ గ్రామ నాయకులు శివ్రసన్న కుమార్ ,విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు.



## హాస్టళ్లలో నాణ్యమైన భోజనం పెట్టాలి

మునిపల్లి,జులై 7(జనం సాక్షి ):

ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు మండలంలోని కంకోల్ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం గ్రామస్తులతో కలసి పరిశీలించారు. హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి గదిలో ఫ్యాన్లు బిగించాలని, బాత్రూంలు శుభ్రపరచాలని డిమాండ్ చేశారు.

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలను నాటిన భాజపా నాయకులు

**బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము**

**వనపర్తి బ్యూరో జులై 07 (జనంసాక్షి)**

జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి నాయకుడు మోహన్ సాగర్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని 22వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు , ఇద్దరు ప్రధానులు ,రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు అని కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. అఖండ భారతానికి,దేశ ఐక్యత కు నాంది పలికిన



గొప్ప మేధావి అని అన్నారు. అదేవిదంగా దేశంలో మూడోసారి బీజేపీ అధికారం లోకి వచ్చిందంటే దానికి కారణం పూర్వంలో సిద్ధంతాలతో కూడిన జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వల్లనే అని అన్నారు. అలాగే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మోదీ పిలుపు మేరకు బిజెపి నాయకుడు మోహన్ సాగర్ ఆధ్వర్యంలో 22వ వార్డులో పూలు, పండ్ల మొక్కలను నాటడం జరిగిందని రాబోయే కాలంలో కాంగ్రెస్కు వనపర్తిలో రోజురోజుకి మన గడ లేకుండా పోతుంది మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఎనిమిది సీట్లను కైవసం చేసుకున్నది బిజెపి అదేవిధంగా మరి వనపర్తి మున్సిపాలిటీలో కేవలం అధికారం ఉన్నప్పుడే పార్టీలు మారుతారు వారికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు ప్రజలు అన్ని గమనిస్తున్నారు వనపర్తి మున్సిపాలిటీని కైవసం చేసుకునే దిశగా భారతీయ జనతా పార్టీ అడుగులు వేస్తుంది మరి ప్రతి ఒక్కరూ 33 వార్డుల్లో చెట్లు నాటాలని పర్యరక్షణ కాపాడాలని బచ్చు రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వార్డు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కొండపాక,జూలై, 7 (జనం సాక్షి):**

కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి జెడ్ పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 2005 , 2006 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని నేటితో 18 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆదివారం చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. చిన్ననాటి తీపి జ్ఞాపకాలను, చిలిపి చేష్టలను నెమరు వేసుకుంటూ వారి గురువులను ఘనంగా సన్మానించి, గురువులు నేర్పిన విద్య ఉపయోగపడుతున్నందుకు ఆనందంగా ఉందన్నారు. విద్యతోని సమాజంలో మంచి పేరు తెచ్చిందని ఒక్కొక్కరు మాట్లాడుకుంటూ వారి అనుభవాలను గురువుల ముందు చెప్పుకొచ్చారు.విద్యార్థులు మాట్లాడుతున్న మాటలకి ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.విద్యార్థులందరూ కలసి ఉపాధ్యాయులకు,మెమోంటోలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశం, నరసింహులు ,ఉపాధ్యాయురాలు వాకులాదేవి, పూర్వ విద్యార్థులు ఈగ చిన్న రాజు, రాచకొండ బిక్షపతి, సున్నం భాస్కర్, దేవి నర్సింలు, సత్యనారాయణ, రాజు, భాస్కర్, రఘుమా రెడ్డి, కంకణాల మైపాల్, ఎర్ర మంజుల, శ్రీలత, ఎండి రజియా బేగం, ఎర్ర స్వప్న, సంతోష, పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.



## స్నేహ బంధం ఎంత మధురం..!

**హత్నూర: జూలై 07 (జనం సాక్షి)**

మండలంలోని కాసాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 బ్యాచ్ చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. 27 యేళ్ల తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారి స్నేహ బంధం లోని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో రమాదేవి, పద్మ, మంగమ్మ, స్వప్న, షడ్రక్, వెంకటేష్, మల్లేశం, మోహిన్, హర్షవర్ధన్, కరుణాకర్, రమేష్ గౌడ్, అరుణాచారి, చంద్రయ్య, నర్సింలు, నాగరాజు, రాములు, శ్రీను, ప్రభు కృష్ణ, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన ఆత్మీయ సమ్మేళనం..!

**న్యాల్ కల్, జులై 07, (జనం సాక్షి)**



18 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులు, వారికి విద్యా, బుద్ధి బోధించిన ఉపాధ్యాయులు ఒకటయ్యారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వారందరిని ఒకే తాటికి తెచ్చింది. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు, వ్యాపారం, వ్యవసాయం, రాజకీయాలు, స్వచ్ఛంద సంస్థలు, తదితర పనుల్లో నిమగ్నమై ఉన్న వారందరూ ఒక తాటికి చేరుకొని ఒకరిని ఒకరు ఆత్మీయతతో పలకరించు కున్నారు. న్యాల్ కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005-2006 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని అతిథి రెస్టారెంట్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీలకు పాఠాలు బోధించి ఉన్నత స్థితికి తీసుకువచ్చిన ఉపాధ్యాయులకు నాటి విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేశారు. పలువురు ఉపాధ్యాయులు సమ్మేళనంలో విద్యార్థినీలకు మార్గదర్శనం చేశారు. ఒకరినొకరు ఆరోగ్య, ఆర్థిక, కుటుంబ నేపథ్యం, తదితర అంశాలపై చర్చించుకుని సరదాగా ముచ్చటించారు. ఆర్థిక, ఆరోగ్య, విద్య, స్వయం ఉపాధి, తదితర అంశాలపై ఒకరినొకరు సహకరించు కోవాలని ఉపాధ్యాయ బృందం సూచించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో ఆహ్లాదంగా, సంతోషంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మయ్య, మీనా, ప్రభాకర్, సుధాకర్, నగేష్, పూర్వ విద్యార్థినీలు కిరణ్ కుమార్ గౌడ్, యాదగిరి, శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఖలీల్, ప్రియాంక, అన్వేష్, శ్రీను, తుకారం, తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీటిసి పద్మా వెంకటేశ్‌కు సన్మానం

**పెబ్బేరు జూలై 7 (జనం సాక్షి)**

పెబ్బేరు జడ్పీటిసి పెద్దింటి పద్మా వెంకటేశ్‌ను ఆదివారం రంగాపురం గ్రామం వారి నివాసంలో సన్మానించారు. పెబ్బేరు మండలంలో జెడ్పీటిసి పదవిలో 5సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకొని హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా వై శాఖపూర్ గ్రామానికి చెందిన యువత జడ్పీటిసి దంపతులను మర్యాదపూర్వకంగా సన్మానించి గౌరవించారు. రాజకీయంలో రాణించడం పెద్ద విషయమని, ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయే అవకాశం తమకు రావడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మన్యం నాయుడు ,జాలివాలా శివ కుమార్ నాయుడు, గువ్వల గోపాల్, బొడ్డు పల్లి శంకర్, సంద కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగ్గారెడ్డి పుట్టినరోజు వేడుకలు

**కొండాపూర్ జూన్ 7( జనం సాక్షి)**

సంగారెడ్డి నియోజకవర్గం లోని కొండాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగారెడ్డి కేంద్రంలోని హైబిలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు నియోజకవర్గం పరిధిలోని మండలాల వారిగా కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, నరసింహారెడ్డి, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, సునీల్, మల్లారెడ్డి, వెంకటేశం గౌడ్. గురు రాజ్, నర్సింలు జై రాములు, సునీల్, ప్రభుదాస్, శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**మక్తల్ జూలై 07 (జనంసాక్షి)**

మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. అదివారం ఉదయం మక్తల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ భాగ్య లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## కృతజ్ఞత సభను విజయవంతం చేయండి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 8న జరిగే పాలమూరు పార్లమెంట్ సభ్యులు డి కే అరుణ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒకప్రకతనలో కోరారు.మధ్యాహ్నం 1గంటలకు స్థానిక మెట్రో ఫంక్షన్ హాల్‌లో జరిగే కృతజ్ఞత సభ లో ముఖ్య అతిథులుగా పార్లమెంట్ సభ్యురాలు డి.కే అరుణ, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే. రతంగ్ పాండు రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు పాల్గొంటారని తెలిపారు. ఈ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల అన్నదానం

**మల్దకల్ జులై 6 (జనంసాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. ఉదయం దేవాలయంలో అర్చకులు, వాల్మీకి పూజారులు అభిషేకాలు,అర్చనలు, మంగళహారతి నిర్వహించారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు.ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరపున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇస్లామిక్ సంవత్సరాది

### మొహర్రం ప్రాశస్త్యం

ముస్లీంలకు ఆరాధ్యుడైన మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమాం హుస్సేన్‌తో పాటు 72 మంది కుటుంబ సభ్యులు యజీదుల చేతుల్లో షహీదులైన (అమరులు) వైనాన్ని పురస్కరించుకుని విశ్వవ్యాప్తంగా సంతాప దినాలు నిర్వహిస్తారు. అందుకే మొహర్రం మాసంలో షియా, సున్నీ ముస్లింలు సంతాప దినాలుగా జురపుకోవడం ఆనవాయితీ. హజరత్ ఇమాం హుస్సేన్‌ను స్మరిస్తూ, తమ సంతాపం తెలుపుతారు. సున్నీ తెగకు చెందిన ముస్లింలు ఉపవాస దీక్షలతో పాటు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకుంటారు. మొహర్రం మాసాన్ని పురస్కరించుకుని  తేదీల్లో రెండ్రోజుల సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మొహర్రం సందర్భంగా తెలంగాణ సర్కారు రెండ్రోజులు హాలీడేస్ డిక్లేర్ చేసింది. అధికారిక క్యాలెండర్ ప్రకారం, జులై 16, 17 తేదీల్లో (మొహరం మాసం 9,10 తేదీలు )ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులకు సెలవులు ప్రకటించింది.



## ఉద్యోగుల హెల్త్ కార్డులను చెల్లే విధంగా చర్యలు తీసుకోవాలి

**మల్దకల్ జులై 7 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారుగా 5000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఉద్యోగులు ఉపాధ్యాయుల హెల్త్ కార్డులు రీయంబర్స్మెంట్ ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర విభజన తర్వాతే కూడా 2019 వరకు అంగీకరించబడింది, 2020 నుంచి చెల్లుబాటు కావడం లేదు.ఇది ఉద్యోగులకు శాపంగా మారింది.కావున తక్షణమే స్పందించి ఇరు రాష్ట్రాలు కూడా సరిహద్దు ఉద్యోగులకు ఎక్కడైనా హెల్త్ కార్డు చెల్లే విధంగా అనుమతించగలరని డిమాండ్ చేయడం జరిగింది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకికర్నూల్ ఎంపీ కలిసి వినతి పత్రం అందజేసి లేఖ రాయవలసిందిగా కోరారు. ఆదివారం ఎంపీ నాగరాజు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు కే బుచ్చన్న ప్రధాన కార్యదర్శి మేడికొండ ఈశ్వర్, తెలంగాణ నడిగడ్డ ఫోరం జిల్లా అధ్యక్షులు పాల్వాయి లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి కొండాపూర్ ప్రతాప్ ఎంపీని కలిసిన వారిలో ఉన్నారు.

# క్రీడా ప్రాంగణాలకు మోక్షం ఎప్పుడు..?

టార్గెట్లు పూర్తి చేయడానికి కాంట్రాక్టర్ల కడుపు నింపడానికే ఇలా క్రీడా ప్రాంగ ణాలను ఏర్పాటు చేశారా అనే అనుమానాలు వస్తున్నాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి తో పాటు పలు గ్రామ, పట్టణాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు పిచ్చి మొక్కలు ముళ్లపొదలతో నిండిపోవడమే కాకుండా ప్రాంగణం మొత్తం వర్షం నీళ్ళు చేరుతున్నాయి. కేవలం పనులు చేసి ప్రజా ప్రతినిధులు, అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మకై ఇష్టం వచ్చిన చోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి బిల్లులు దండుకున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### తుప్పు పట్టిన ఆట సామాగ్రి

జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా క్రీడా ప్రాంగణాలలో ఏర్పాటుచేసిన క్రీడా వస్తువులు తుప్పుపట్టాయి. ఏ క్రీడా ప్రాంగణంలోనూ అవసర మైన వసతులు కల్పించలేదు. ఖోఖో, కబడ్డీ, వాలీ బాల్, లాంగ్ జంప్ కోర్టులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా పట్టించుకోలేదు. కొన్ని చోట్ల లాంగ్ బార్, సింగిల్, డబుల్ స్తంభాలు ఏర్పాటు చేయలేదు. ఇప్పటివరకు తమకు ఎలాంటి కిట్లు అందలేదని క్రీడా నిర్వాహకులు చెబుతున్నారు.

### ఖాళీ బోర్డులే దర్శనం ఇస్తున్నాయి

గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో బోర్డులు తప్ప వేరే క్రీడా వస్తువులు కనిపిం చడం లేదు. ఇక సదాశివపేట పట్టణంలోని గురు నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణంలో వలస కూలీలు గుడారాలు వేసుకున్నారు. ఈ క్రీడా ప్రాంగణంలో ఖోఖో, వాలీబాల్ ఆడుకోవడానికి వేసిన పోల్స్ తుప్పు పట్టి పోతున్నాయి. క్రీడా ప్రాంగణంలో ఇలాంటి ఏర్పాటు లేదు. క్రీడా ప్రాంగణాలుగా ఎంపిక చేసిన స్థలాలు అనువుగా లేకపోవడమే ఇందుకు కారణం. అధికారులు ఇచ్చిన టార్గెట్లకు అనుగుణంగా లీడర్లు పెట్టిన ఒత్తిడికి ఊరిలో ఎక్కడో ఉన్న జాగాలను చూపి బోర్డులు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలపై దృష్టి పెట్టి గ్రామీణ ప్రాంత యువత క్రీడలు ఆడుకునే విధంగా ప్రాంగణాలు సిద్ధం చేయాలనిజిల్లా ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌తో సబ్ స్టేషన్ ఆపరేటర్‌కు గాయాలు

### చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలింపు

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 07(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పుల్జాల సబ్ స్టేషన్ లో ఆదివారం సబ్ స్టేషన్ ఆపరేటర్ కు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పుల్జాల సబ్ స్టేషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ నసీరుద్దీన్ సబ్ స్టేషన్ లో నెలకొన్న మరమ్మత్తులను చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరా నిలిపి పనిచేస్తున్న చాలా కాలంగా ఏబీ స్విచ్ లను మెయింటెనెన్స్ చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ ఘాతానికి గురైన నసీర్ కుడి చెయ్యి పూర్తిగా కాలింది. సబ్ స్టేషన్ పక్కన ఉన్న కొందరు రైతులు గుర్తించి నసీర్ ను నాగర్ కర్నూల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆస్పత్రి వద్ద విద్యుత్ శాఖ ఏఈ గోపాల్ రెడ్డి విద్యుత్ ఘాతానికి గురై చికిత్స పొందుతున్న నసీర్ ను పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో తరచుగా ఏదో ఒకచోట విద్యుత్ ప్రమాదాలలో ఆ శాఖ సిబ్బంది ఉద్యోగులెె ప్రమాదాల బారిన పడుతున్నారు. వారం రోజుల్లో నాగర్ కర్నూల్ మండలంలోనే రెండు సంఘటనలు జరగడం చర్చనీయాంశంగా మారింది. సబ్ స్టేషన్ లలో మెయింటెనెన్స్ పనులు చేయాల్సి ఉండగా అలాంటివి ఏవి చేయకుండానే బిల్లులు చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పుల్జాల సబ్ స్టేషన్‌లో సైతం 33 కెవి విద్యుత్



సరఫరా అయ్యే. బ్లేడ్ ల మరమ్మతులు చేయకపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలపడం ఇబ్బందిగా మారిందని తెలుస్తోంది. పుల్జాల సబ్ స్టేషన్‌లో ఏ బి స్విచ్ ల సమస్య ఉన్నట్లు ఆ శాఖ ఉద్యోగులే చెబుతుండడం గమనార్హం. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ప్రజలు విద్యుత్ శాఖ ఉద్యోగులు కోరుతున్నారు.



## అపోలో ఫార్మసీ ప్రారంభించిన కొత్త కళ్యాణ్ రావు

**చిన్నంబావి జూలై నేడు (జనం సాక్షి)**

చిన్నంబావి మండలం వెలగొండ గ్రామంలో వెంకట కృష్ణారెడ్డి మరియు వీరస్వామి కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న అపోలో ఫార్మసి మందుల దుకాణం ప్రారంభోత్సవానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ రావు మాట్లాడుతూ అపోలో ఫార్మసీ యాజమాన్యులకు ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మంచి మెడిసిన్ అందించాలనే సదుద్దేశంతో వెలగొండ గ్రామంలో అపోలో ఫార్మసీ మెడికల్ షాప్ ను నిర్వహించడం శు భపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్, మండల సీనియర్ నాయకులు మందడి చిదంబరం రెడ్డి, వెలగొండ ఎంపీటీసీ మహాదేవ్ గౌడ్, మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు ఇందిరా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిరణ్ కుమార్ గౌడ్, మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విషయంలో ప్రభుత్వం చిన్నచూపు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



అంగన్వాడి విషయంలో ప్రభుత్వం చిన్న చూపు చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సిఐటియు నాయకులు డిమాండ్, అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని జులై 6 నుండి అంగన్వాడి ల రిలే దీక్షలు రెండవ రోజు కూడా కొనసాగించడం జరిగిందని ఆ సంఘ నాయకులు ప్రభుత్వంపై తీవ్ర మండిపడ్డారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం పూలదండ వేసి దీక్షలను ప్రారంభించారు. ప్రభుత్వ ము దిగి వచ్చేదాకా కొనసాగుతాయనితెలిపారు. రెండోరోజుదీక్షలో పద్మమ్మ, నర్సింగమ్మ, మౌలానా ,తిమ్మమ్మ, సాకలి బాలమ్మ, తిప్పమ్మ, లక్ష్మమ్మ, నర్సింగమ్మ తడితరులు కూర్చున్నారు

## జహంగీర్ ఖాన్ మృతి పట్ల ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు సంతాపం

**మల్దకల్ జులై 7 (జనంసాక్షి)**



గద్వాల పట్టణానికి చెందిన ఎస్పీ సౌండ్ అండ్ డెకరేట్స్ యజమాని జహంగీర్ ఖాన్ మృతి పట్ల మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.గత 30 సంవత్సరాలుగా మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు దేవాలయంలో గోపురాలకు అందమైన విద్యుత్ బల్బులు, లైటింగ్ అమరుస్తూ దేవాలయ రమణీయతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా జహంగీర్ ఖాన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**మానవపాడు, జూలై 07 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండల కేంద్రంలో ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా మాజి జిల్లా ఉపాధ్యక్షుడు అడ్డాకుల ఎలీషా మాదిగ అధ్వర్యంలో, ఘనంగా ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి..దండోరా జెండా ఎగరవేసి ఎమ్మార్పీఎస్ నాయకులు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలు మాస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి జిల్లా... కన్వీనర్ మాస్తాన్ మాదిగ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజు మాదిగ.శీను మాదిగ.పాండు మాదిగ (అమాలి)చిన్న సుంకన్న, మాదిగ, అంజి మాదిగ, సుబ్బారాయుడు మాదిగ.జాని మాదిగ.దేవన్న మాదిగ.ఈదన్న మాదిగ.చిన్న నాగన్న మాదిగ. మదిలేట్టి మాదిగ, మద్దిలేట్టి మాదిగ.లక్ష్మినారాయణ మాదిగ, రామ్ దాసు, బిసన్న మాదిగ, చంటి మాదిగ తదితరులు పాల్గొన్నారు



**గద్వాలనడిగడ్డ, జూలై 07, (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కే టి దొడ్డి మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తాయప్ప, నక్కాలి నర్సిములు,నర్సిములు, కొండాపురం రాజు, మారెప్ప, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



**వనపర్తి, జూలై07 (జనంసాక్షి).**

మందకృష్ణ మాదిగ జన్మ దినోత్సవాన్ని ఆదివారం వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో ఘనంగా జరుపుకున్నారు .30 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేశారు. పాన్ గల్ మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గంధం లక్ష్మయ్య మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పెరుమాళ్ళ రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గంధం మహేష్ మాదిగ, దావజిపల్లి వెంకటేష్ మాదిగ, గజ్జల నరసింహ, ఎమ్మెస్ సార్వభౌమ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు మధు, మిగతా వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



**మల్దకల్ జులై 7 (జనంసాక్షి)**

మల్దకల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 30వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ఆదివారం జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటిసి భాస్కర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అడ్డాకుల మోషన్న మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు. మందకృష్ణ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ సీనియర్ నాయకులు రత్నం మాదిగ, జయనందం మాదిగ, సుధాకర్ శివకుమార్, ఎలీషా, ప్రభాకర్, తిమ్మరాజు, మల్లేష్, రాజేష్, సామేలు, వెంకటేష్, విజయ్, చిన్న ఇసాకు, శాంతికుమార్, యసేపు, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.



**వీపనగండ్ల, జులై 7(జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఎమ్మార్పీఎస్ వీపనగండ్ల గ్రామ అధ్యక్షుడు మొలకలపల్లి నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మొలకలపల్లి పరుషరాముడు మాదిగ ఎమ్మెస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు,మీసాల శ్రీను మాదిగ, సీనియర్ నాయకులు దయ్యపు రవివర్మ మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా దేవని మహేష్ మాదిగ, ఎం.ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యపు కృష్ణ మాదిగ, తోలు రాముడు మాదిగ, గడ్డమీది అభిషేక్ మాదిగ గడ్డమీది ఎల్లయ్య, దేవని గణేష్ మాదిగ,తప్పేట నందిశ్వర్ మాదిగ, గడ్డమీది సింహాద్రి మాదిగ, కృపాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ వనపర్తి జిల్లా జూలై 7 (జనం సాక్షి)**

అమరచింత మండల కేంద్రంలోని ఆదివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు రాష్ట్ర నాయకులు మందకృష్ణ 1994 న మాదిగల ఐక్యతకై మాదిగ దండోరా స్థాపించి 30వ వార్షికోత్సవము కావడంతో గ్రామాల నాయకులు మరియు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అమరచింత కొత్త బస్టాండ్ దగ్గర జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ అధ్యక్షులు ప్రకాష్, ఎంఎస్పి మండలాధ్యక్షుడు శ్యామ్ కుమారు, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.





**చేర్యాల జులై 07 (జనంసాక్షి) :**

ఎమ్మార్పీఎస్ అధినేత మహా నేత మంద కృష్ణమాదిగ 60వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం పెద్దరాజుపేట గ్రామ, చేర్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షులు మ్యాకల నర్సింహులు మాదిగ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి యం.ఇ.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరాఠీ సంతోష్ మాదిగ, యం.జే.ఎఫ్ ఉపాధ్యక్షులు కర్రోళ్ళ నవజీవన్ ముఖ్యాతిధులుగా పాల్గొని మాట్లాడుతూ..ఎమ్మార్పీయస్ పేరుకు కులసంఘమే కానీ ఎన్నో మానవతా ఉద్యమాలు చేసి ఫలితాలు రాబట్టినందున అది ఇవ్వాలా సబండ కులాలకు దగ్గరైంది,నేడు ఎమ్మార్పీఎస్ అంటే మానవతా రిజర్వేషన్ల పోరాట సమితి గా రూపాంతరం చెందింది అని పేర్కొన్నారు.



**హుస్నాబాద్, జూలై 07(జనంసాక్షి)**

హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం అంబేద్కర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏబిసిల వర్గీకరణ కోసం రాష్ట్ర మంత్రి ఆమోదం తెలిపి పంపియాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సీనియర్ తెలంగాణ రాష్ట్ర దళిత సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ బత్తుల చంద్రమౌళి ఉద్యమ కళాకారుడు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన నాయకుడు కుల సంఘ పెద్దమనిషి గడిపే చందు, గడిపే అంతయ్య, డప్పు కళాకారులు దుద్దెనపల్లి స్వామి, బొజ్జ మల్లయ్య ,దుబ్బుల మల్లేష్, మాచర్ల బాబు, గడిపే మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రికెటర్ ధోని జన్మదిన వేడుకలు

**నాగల్గిద్ద జులై 07 (జనం సాక్షి)**

నాగల్గిద్ద మండలంలోని మొర్గి గ్రామంలో ఆదివారం రోజు భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మహేందర్ సింగ్ ధోని 43వ జన్మదిన వేడుకలు ధోని అభిమానులు మరియు ప్రముఖ సామాజిక సేవకర్త డి ఓంప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, గుండేష్, సురేష్, ధనరాజ్, సుమంత్, వీరేందర్, వినయ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతోనే పుణ్యఫలం

### లోక కళ్యాణార్ధ పూజలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ కూచుకుళ్ళ సరిత రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 07(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో లోక కళ్యాణార్థం విద్య వ్యవసాయ వ్యాపార రంగాలు రాణించడంతోపాటు సకలజనులు సుఖసంతోషాలతో జీవించేందుకు శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయుధ చండీ రుద్రయాగం తో పాటు కళ్యాణాలు హెూమాలకు అశేష జనాభావళి హాజరై విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు విశేష పూజా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ సరిత రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఓం నగర్ కాలనీలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో దంపతులు పాల్గొని తీర్థప్రసాదాలు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 83వ అతి రుద్ర మహాయాగాన్ని నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించడం ఎంతో పుణ్యఫలం అని అన్నారు. భక్తుల దాతృత్వంతో నిర్వహిస్తున్న కార్యక్రమం సంకల్ప బలంతో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.